# ఆధార్ సమాచార వినియోగానికి అంగీకార పత్రం

వ్యవసాయ శాఖ రూపొందిస్తున్న రైతుల డేటాబేస్ లో నా ఆధార్ సమాచారాన్ని ఉపయోగించి ప్రామాణీకరించడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ఆ క్రమంలో నాకు సంబంధించిన ఆధార్ గుర్తింపు సమాచారం అనగా, ఆధార్ నెంబర్ , బయోమెట్రిక్ సమాచారం, డెమోగ్రాఫిక్ సమాచారం తో ప్రామాణీకరించడానికి నాకు అభ్యంతరం లేదు. ఆధార్ ఆధారిత ప్రామాణిక డేటా వ్యవస్థను రూపొందించడంలో నా సమాచారాన్ని స్వచ్ఛందంగా ఇవ్వడానికి ఆధార్ యాక్ట్ 2016, సంబంధిత విధి విధానాలకు లోబడి సమ్మతి తెలియజేస్తున్నాను. ఈ సమాచారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న వ్యవసాయ సంబంధిత పథకాలకు అంటే వివిధ సబ్సిడీలు , లబ్ది చేకూర్చే పథకాలు, సేవలకు సంబంధించినవి. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తున్న వివిధ పథకాల లబ్ది పొందడానికి ఉద్దేశించినవి అని తెలుసుకున్నాను.

వ్యవసాయ శాఖ డేటాబేస్ ప్రామాణికరణకు అవసరమైన సమాచారం గురించి నాకు అర్ధం చేయించారు. నేను ఇచ్చిన సమాచారాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ వారు వినియోగించే ఉద్దేశాన్ని నాకు వివరించారు. ఈ సమాచారాన్ని రైతులకు అందజేసే సబ్సిడీల కోసం, పథకాల లబ్ది కోసం, వివిధ పథకాల కింద రైతాంగానికి అందజేసే సేవల లబ్దిని సంబంధిత రైతుకు బదిలీ చేయడానికి వినియోగిస్తారని నాకు తెలియజేసారు .

నేను ఈ సమాచారాన్ని స్వచ్ఛందంగా అందజేస్తున్నాను. ఈ సమాచారం నిజమైనది, సరైనది, పూర్తీ వివరాలతో కూడినది గా హామీ ఇస్తున్నాను.

**(రైతు సంతకం/వేలి ముద్ర)**

రైతు పేరు :- ______________________________

తండ్రి/భర్త పేరు :- ______________________________

ఆధార్ నెం :- ______________________________

మొబైల్ నెం :- ______________________________

గ్రామం పేరు :- ______________________________

మండలం పేరు :- ______________________________

జిల్లా పేరు :- ______________________________